# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**కోడుమూరు,డిసెంబర్ 18, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోడుమూరు అగ్రికల్చర్ ఎడిఏ సాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమడగుంట్ల గ్రామంలో జరగిన రైతు రెవెన్యూ సదస్సుకు సర్పంచ్ వరలక్ష్మీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాలు 45 రోజుల పాటు జరుగుతాయని, ఈ సదస్సుల ద్వారా వచ్చిన భూసమస్యలపై తాము 45 రోజులల్లో పరిష్కరిస్తామన్నారు. రైతులిచ్చిన సమస్యలన్నీ రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం జరిగిన సదస్సుల్లో గ్రామానికి చెందిన 11 మంది రైతులు వారి భూసమస్యల గురించి అధికారులకు విన్నవించారు. గ్రామానికి చెందిన క్షీరసాగరరెడ్డి, మహేశ్వరరెడ్డి, క్రిష్టారెడ్డి, చంద్రశేఖరరెడ్డిలకు సంబంధించిన భూ సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో చిల్లబండ గ్రామానికి



చెందిన చంద్రశేఖరరెడ్డి అనే రైతు తన పొలానికి వెళ్లే రస్తా మార్గాన్ని చూపాలని అధికారులకు విన్నవించారు. అలాగే టీడీపీ సీనియర్ నాయకులు క్రిష్టారెడ్డి అనే రైతుకు చెందిన పొలంకు సంబంధించిన 137 సర్వే నెంబర్ల కింద 21 ఎకరాలు ఉన్నట్లు తనకిచ్చిన పట్టాదారు పాసుపుస్తకంలో ఉండగా ఆన్‌లైన్‌లో కేవలం 17.85 ఎకరాలు మాత్రమే ఉందని చూపడం ఏమిటని తాహాశీల్దార్ వెంకటేష్ నాయక్ దృష్టికి తెచ్చారు. తాను పట్టాదారు పుస్తకాల కోసం తాను ధరఖాస్తు చేసుకున్న సమయంలో రిజిష్టర్ డాక్యూమెంట్లను పొందుపర్చానని, దాని ప్రకారం ప్రభుత్వం పట్టదారు పుస్తకాలల్లో రెండు సర్వే నెంబర్ల కింద 21 ఉన్నట్లు రికార్డులు ఉన్నాయన్నారు. ఇదే ప్రకారంగా ఆన్‌లైన్‌లో మాత్రం తన రెండు సర్వే నెంబర్లలో 17.85 ఎకరాల భూమి చూపడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఇటీవల తాను సాగు చేసిన పంటలకు పంట భీమా ఇన్సూరెన్స్ సొమ్ము కట్టేందుకు వెళితే తన నుంచి 17.85 ఎకరాలకు మాత్రమే నగదును కట్టించుకున్నారని ఆరోపించారు. పట్టాదారు పాసు పుస్తకాల ప్రకారం తనకున్న భూమి ప్రకారం ఆన్‌లైన్‌లో ఎందుకు నమోదు చేయలేదని చూపిస్తూ ఈ సమస్యను పరిస్కరించాలని ఆ రైతు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు తిరుపతయ్య, వీఆర్వోలు మధు, లద్దగిరి షేకన్న, గ్రామ సర్వేయర్లు వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కొళాయి కనెక్షన్లకు డిపాజిట్లు చెల్లించాలి..



**హొళగుంద,డిసెంబరు 18,ప్రభాతవార్త:** అక్రమ కొళాయి కనెక్షన్లకు డిపాజిట్లు చెల్లించాలని, గ్రామంలో 947అక్రమ కొళాయి కనెక్షన్లు గుర్తించామని హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో గ్రామ/వార్డు మెంబర్లతో కలిసి పలు సమస్యలపై తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు సుమారు 947అక్రమ కొళాయి కనెక్షన్లు కలిగి ఉన్నారని తాము చేపట్టిన సర్వేలో భాగంగా వెలుగులోకి వచ్చాయన్నారు. ఆయా అక్రమ కనెక్షన్‌దారులు కచ్చితంగా ఇప్పటి నుండి కొళాయి కనెక్షన్‌కు డిపాజిట్ రూ. 2వేలు చెల్లించి పంచాయతీకి సహకరించాలని లేకపోతే అలాంటి వారి కొళాయి కనెక్షన్లు రద్దు చేయిస్తామని అన్నారు. అంతేకాకుండ అక్రమ కొళాయి కనెక్షన్ల నుండి ప్రస్తుతం ఏడాదికి రూ. 7లక్షలు పంచాయతీ ఆదాయం నష్టపోతుందని అందువల్ల వారి నుండి డిపాజిట్ రూపంలో మరొక ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించేందుకు వాటిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో పలు ఏరియాల్లో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం దరఖాస్తులు అందాయని, అంతేకాకుండ స్థానిక ఈబిసి కాలనీలో విద్యుత్ స్థంబాలకు నూతన వైరును ఏర్పాటు చేసేందుకు వార్డుమెంబర్లు దరఖాస్తును అందించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రజల నుండి వచ్చిన వినతులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు హమీద్, అబ్దుల్ రెహమాన్, సుభాన్, ఖాదర్, రవి, శశికుమార్, చిన్న మల్లయ్య, వీరేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందుధార్మిక సంస్థల కార్యకర్తలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



**కర్నూలు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** హిందుధార్మిక సంస్థల కార్యకర్తలపైన జరుగుతున్న దాడులను అరికట్టాలని బుధవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ప్రవర్, విశ్వంభర్ కాశీ, విశ్వనాథ్ తదితరులు హిందూధార్మిక సంస్థల కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఖండిస్తు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టరుకు, అడిషనల్ ఎస్పీకి వివిధ క్షేత్ర నరహరి హరికృష్ణ, రామకృష్ణయ్య, గోవిందరాజులు వినతిపత్రం అందజేశారు. దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న నరహరి హరికృష్ణ జాతీయ సంస్థలో కార్యకర్తగా ఉన్న ఆయనపై అర్ధరాత్రి దాడులకు దిగడం జెండా కట్ట వీధి మేడం వారి వీధి రోడ్డులో తను నివసిస్తున్న ఇంటి నం. 29/138 వద్ద తీవ్రమైన మంటలు కనబడటం చూస్తే తన మోటార్ బైక్ ఏపీ39ఎస్ జడ్-5715 నం.గల యమహా మంటల్లో తగలబడటమే కాక ఇంటికున్న ప్లాస్టిక్ సీట్ చెక్క స్థంబాలు కూడ ఉద్దేశపూర్వకంగా పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈహఠాత్ పరిణామంతో కుటుంబ సభ్యులందరు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈవిషయంపై ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఐ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల రాయచోటి, వీ కోట, తిరుపతి తదితర ప్రాంతాల్లో హిందువులను లక్ష్యంగా చేసుకొని విధర్మీయులు దాడులకు దిగడం తీవ్రమైన చర్యగా భావిస్తున్నట్లు కర్నూలు జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు పేర్కొంటున్నారు. ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది.

## సిసిరోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ఖచ్చితంగా ఉండాలి

:- చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్



**చిప్పగిరి,డిసెంబరు 18,ప్రభాతవార్త:** చిప్పగిరిలో రూ. 40లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ఖచ్చితంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్ పేర్కొన్నారు. బుధవారం చిప్పగిరి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర చిన్న ఊరాకిలి దగ్గర నిర్మాణాలు చేపడుతున్న సిసిరోడ్ల వద్ద ఇంజనీరింగ్ అసిస్టెంట్ పావని, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్‌లు అక్కడే దగ్గరుండి క్వాలిటీ సిమెంట్, క్వాలిటీ ఇసుకతో పాటు సందులలో ఇబ్బందులు లేకుండ లెవెల్‌గా నీరు నిల్వ ఉండకుండ ఉండాలని ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్డు వద్ద ఉండి నిర్మాణ పనులు చేయించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి పనితీరు పట్ల చిప్పగిరి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు కాంట్రాక్టర్ లింగన్న, సుంకన్న, పోతురాజుల పురుషోత్తం వద్ద వారితోనే ఉంటూ రోడ్డుకు అడ్డంగా ఉన్న కట్లను గోడలను పీకించి సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేయించారు. పంచాయతీరాజ్ అధికారులు డిఈలు, ఏఈలు, కార్యదర్శిలు ఉండి పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి అశోక్, చిప్పగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి అంటు వ్యాధి కాదు..అంటించుకునే వ్యాధి..!

:- డాక్టర్ శ్రీకాంత్

**ఆలూరు,డిసెంబరు 18,ప్రభాతవార్త:** హెచ్ఐవి అంటు వ్యాధి కాదు..అంటించుకునే వ్యాధి..అని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఏపి స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆద్వర్యంలో ఆర్డీప్ సంస్థ వారు ఆలూరు నందు హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



కార్యక్రమం నందు డాక్టర్ శ్రీకాంత్ హెచ్ఐవి,ఎయిడ్స్‌పై అవగాహన స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదన్నారు. ఈ హెచ్ఐవి వ్యాధి నాలుగు మార్గాల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని తెలిపారు. అనంతరం ఆర్డీప్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవి రోగుల పట్ల వివక్ష చూపరాదని వీరికి మందులు అందించి ఆత్మస్థైర్యాన్ని నింపి వారి కుటుంబాలకు తగిన సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీప్ సిబ్బంది, అనిత, రంగన్న, సావిత్రి, యర్రిస్వామి, వెంకటేష్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి అసలైన దేవాలయం పార్లమెంట్ అని అమిత్‌షాకి తెలియదా..?

**ఆలూరు,డిసెంబరు 18,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి అసలైన దేవాలయం పార్లమెంట్ అని అమిత్‌షాకి తెలియదా..అని మాలమహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మనువాద ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకులారా బాబాసాహెబ్ అంబేడ్కర్ పేరు తెలిస్తేనే వణికిపోతున్నారే నేడు మీరు పార్లమెంట్‌లో కూర్చున్నారంటే ఆయా పదవులు అనుభవిస్తున్నారంటే అది కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ భిక్ష అని మర్చిపోతున్నారా అన్నారు. ఈ సమాజానికి ఎలాంటి సంకేతాలు పంపిస్తునారు పార్లమెంట్‌లో పలకాల్సింది రాజ్యాంగాన్ని రచించిన వారి పేర్లు తప్ప దేవుడు పేరు తలిస్తే చట్టాలు పనిచేయవని మీకు తెలియదా..అని ప్రశ్నించారు. మీరు దేవుడి పేరు తలవాలనుకుంటే ఆయా గుళ్లకు వెళ్లి భజనలు చేసుకోండి తప్ప ప్రజాస్వామ్యానికి అసలైన దేవాలయం పార్లమెంట్ అని తెలియదా..ఖబర్దార్ అమిత్‌షా వెంటనే నీ పదవికి రాజీనామా చేసి బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర ఆయన కాళ్లు పట్టుకుని క్షమాపణ కోరాలని దళిత బహుజనులు అంబేడ్కర్ వాదులు రాజ్యాంగంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరు డిమాండ్ చేస్తున్నారన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభలు

:- చిప్పగిరి తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్



**చిప్పగిరి,డిసెంబరు 18,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దౌల్తాపురం గ్రామంలో రెవెన్యూ కార్యదర్శి టి.పెద్దన్న ఆద్వర్యంలో రైతులతో కలిసి గ్రామసభను గ్రామ సచివాలయం ముందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో రైతుల భూములకు సంబంధించి సమస్యలను ఏమి ఉన్న సభ దృష్టికి తీసుకువస్తే అధికారులతో కలిసి పరిష్కరిస్తామన్నారు. భూములు కొలతలలో తేడాలు, ఒకరి పేరు నుండి ఇంకొకరి పేరుపైకి వ్యత్యాసాలు తేడాలు ఏమైనా ఉంటే వాటిని అర్జీల రూపంలో తెలియజేయాలన్నారు. వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత, సీనియర్ సర్వేయర్ నారాయణ, దౌల్తాపురం సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మేకల రామాంజనేయులు, నంచర్ల సంజీవరాయుడు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌కి మైపర్ అధ్యాపకుల అభినందన



**కర్నూలు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో బుధవారం సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల యందు మూడోసంవత్సరం బికాం చదువుతున్న ఏకే హార్షవర్ధన్ రిపబ్లిక్ డే సందర్భంగా ఎన్ఎస్ఎస్ నందు నేషనల్ రిపబ్లిక్ డే పెరేడ్‌కు సెలెక్టు అయిన ఆ విద్యార్థిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈసందర్భంగా మైపర్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అండ్ వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ విద్యార్థిని అభినందించి ప్రతి విద్యార్థి ఈ విద్యార్థి మాదిరిగా ఎన్ఎస్ఎస్ ఆక్టివిటిస్ నందు పాల్గొని ఉన్నత స్థానాలకు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 21న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేదీన స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గౌరీదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్, వ్యవసాయం, గృహనిర్మాణం, ప్రాథమిక విద్య, ఉపాధి హామీ పథకం, పారిశుధ్యం, వెలుగు, ప్రజారోగ్యం, పశుపోషణ, స్త్రీ, శిశు సంక్షేమం, మార్కెట్‌యార్డు, రెవెన్యూ శాఖ మరియు పౌరసరఫరాలు, పంచాయతీరాజ్‌లపై చర్చిస్తున్నట్లు తెలియజేశారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు

## కష్టపడితే ఏదైనా సాధిస్తారు

-వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్



**కర్నూలు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** విద్యార్థులు కష్టపడితే ఏదైనా సాధిస్తారని ఆ దిశగా ముందుకు వెళ్లాలని క్లస్టర్ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ అన్నారు. ఈనెల 21 నుండి 28 వరకు కాలికట్‌లో జరగనున్న ఇంటర్ యూనివర్శిటి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు వెళ్లే క్లస్టర్ యూనివర్శిటి టీంకు వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, కులసచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ డ్రెస్సును బుధవారం అందజేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుంటున్న సమయంలో క్రీడలపై శ్రద్ధపెడితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. ఫుట్‌బాల్ అంటే శారీధృఢత్వంతో పాటు తెలివిగా ఆడాల్సిన ఆట అన్నారు. విజేతలుగా తిరిగివస్తే మరింత ప్రొత్సాహిస్తామన్నారు. కులసచివులు డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లస్టర్ యూనివర్శిటి పరిధిలో ఉన్న క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందిస్తామన్నారు. స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఫుట్‌బాల్ పోటీలకు 18 మంది సభ్యులు ఇద్దరు కోచ్‌లు వెళతారన్నారు. ఈకార్యక్రమంలో డా.బాలసుబ్రమణ్యం, డా.పక్కీరయ్యలు పాల్గొన్నారు..

## ఫీల్డ్ అసిస్టెంట్‌లపై రాజకీయ వేధింపులు ఆపాలి



**కొత్తపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** మండలంలోని ముసలిమడుగు గ్రామ ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ శీలం దేవదాస్ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం డిమాండ్ చేశారు. బుధవారం గ్రామీణ ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్‌లపై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని, రాజకీయ వేధింపులు అపాలని, ఉద్యోగభద్ర కల్పించాలని ఏపీ గ్రామీణ ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్‌ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొత్తపల్లి ఎంపీడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా నాయకులు ఎన్ సంపత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చిరు ఉద్యోగులపై ఎలాంటి వేదింపులుండవని, ఏ ఒక్క ఉద్యోగిని తొలగించమని వారికి అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చాక స్థానిక టిడిపి నాయకులు ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్‌లను తొలగిస్తు తమకు అనుకూలమైన వారిని నియమించుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పార్టీ నాయకులు ఒకే పార్టీలో ఉంటారని గ్యారెంటి ఇవ్వగలరా అని ప్రశ్నించారు. చిన్న ఉద్యోగుల కడుపుకొట్టి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేస్తే వారికి అండగా సిఐటియు పోరాటాలు చేస్తుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లపై రాజకీయ వేధింపులు అపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుధాకర్, నాయుడు, బ్రహ్మయ్య ఆచారి, అరుణ్, స్వాములు, ఎల్లా నాయుడు రత్నాకర్, సురేష్ లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు ఎ పి పిగా శివప్రసాదరావు



**ఆళ్లగడ్డ, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బత్తిన శివప్రసాదరావును రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నియమించింది. ఆయన న్యాయవాద వృత్తి ప్రాక్టీస్ కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ హైదరాబాద్‌లో 1993 మార్చి 17న ఎన్రోల్మెట్ చేశారు. ఆళ్లగడ్డ కోర్టులో 1998 నుండి న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేస్తున్నారు. పలురకాలైన సివిల్, క్రిమినల్ కేసులను వాదించారు. ఆళ్లగడ్డ సబ్‌జైల్ ప్యానల్ అడ్వకేట్‌గా ఐదు సంవత్సరాలు సేవలందించారు. ఈసందర్భంగా బత్తిన శివప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం తనను ఎపిపిగా నియమాకానికి సంపూర్ణ సహకారాలు అందించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, ఆళ్లగడ్డ టిడిపి రథసారధి మద్దూరి భార్గవ్‌రామ్‌నాయుడు, టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బత్తిన నియామకం పట్ల ఆళ్లగడ్డ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ

**కోడుమూరు,డిసెంబర్ 18, ప్రభాతవార్త ః** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షలల్లో మంచి ఉత్తీర్ణత శాతం తీసుకువచ్చేందుకు మోడల్ పేపర్స్‌ను పాఠశాల హెడ్‌మాస్టర్ తైమూర్ భాష అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కార్పోరేట్



విద్యా సంస్థలల్లో చదివే విద్యార్థులతో పోటీ పడేందుకు రిటైర్డు రాయలసీమ ఐ.జి మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ ప్రత్యేక చొరవ చూపి మోడల్ పేపర్స్‌ను అందజేశారన్నారు. వీటితో విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తీసుకురావాలని కోరారు. కోడుమూరు కె.డి.సి చైర్మన్ డాక్టర్ షాకీర్ భాష మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పరీక్షల్లో 560 మార్కులు సాధించిన విద్యార్థులకు తమ సంస్థ నుంచి ఐదు వేల రూపాయలను అందిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో పాఠశాల అద్యాపక బృందం నవీన్, రామచంద్రుడు, ఇస్మాయిల్, ఉషాకిరణ్, క్రిష్ణమోహన్, పిఇటీ సురేంద్ర నాయుడు, కెడిసి సభ్యులు కందనోలు క్రిష్ణయ్య, హనుమంతప్ప, జయ్యన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రోమోర్ సెంటర్‌ను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



**కోడుమూరు,డిసెంబర్ 18, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన కోడుమూరులోని మన గ్రోమోర్ సెంటర్‌ను బుధవారం కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సెంటర్‌లోని మూడు రసాయనక ఎరువుల నమూనాలను అమరావతి ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సెంటర్‌లో ఎరువులను రైతులకు అందించే ధరల పట్టీకలను పరిశీలించారు. రైతులు సాగు చేసే పంటలకు అవసరమయ్యే ఎరువులను మాత్రమే విక్రయించాలని, మోతాదుకు మించి ఎరువులను రైతులకు విక్రయించరాదని సూచించారు. ఎక్కడా కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని, ఎమ్మార్పీ రేట్ల కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**తుగ్గలి,డిసెంబరు 18,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రైతులకు సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు చక్కటి వేదిక అన్నారు. సమస్యల ఫిర్యాదులను స్వీకరించి ఆన్‌లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగ సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఆ గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుల్తాన్ మాట్లాడుతూ కడమకుంట్ల గ్రామ రెవెన్యూలో రెవెన్యూ సదస్సు ద్వారా భూమికి సంబంధించిన సమస్యలను రైతుల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించి, పదేపదే భూ బాధితులను కార్యాలయం చుట్టూ తిప్పకుండ వీలైనంత త్వరగా భూ సమస్యను పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే భూమి కొలతలు వేసేటప్పుడు ప్రతి రైతుకు తెలియపరచి నోటీసులను రైతులకు అందించి కొలతలు వేసి భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, ఎండోమెంట్ ఆఫీసర్, అటవీ శాఖ అధికారి సుంకన్న, సర్పంచ్ మస్తాన్‌బి, విఆర్ఓలు నాగేంద్ర, రంగన్న, టిడిపి నాయకులు సుధాకర్, ఏకాంత, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు అన్ని పర్మిట్లు కలిగి ఉండాలి

**చాగలమర్రి, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** ఫోర్‌వీలర్, టూ వీలర్ వాహనదారులు అన్ని పర్మిట్లు కలిగి ఉండాలని ఎస్ ఐ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చాగలమర్రి పట్టణ సమీపంలోఉన్న టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అలాగే రికార్డులు సరిగా లేనివారికి జరిమానాలు విధించారు. టూవీలర్ వాహనదారులు బండి రికార్డు, లైసెన్స్‌తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ జాగ్రత్తల్లో భాగంగానే వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈతనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో విశేష హోమం

**బనగానపల్లెరూరల్, డిసెంబర్18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి జన్మనక్షత్రం, పుష్యమి నక్షత్రంలను పురస్కరించుకుని బుధవారం ఆలయ అర్చకులు, వేదపండితులు విశేష హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

:-కెనరాబ్యాంకు అధికారి మనోహర్

**సుంకేశ్వరి(మంత్రాలయం),డిసెంబర్ 19,ప్రభాతవార్త:** బ్యాంకులద్వారా విరివిగా అందించే వివిధ రకాల ఋణాలను వినియోగించుకొని ప్రతిఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కెనరాబ్యాంకు మంత్రాలయం శాఖ అధికారి మనోహర్ అన్నారు. మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో ఖాతాదారులకు, రైతులకు, గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె నరాబ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు పంటఋణాలు, వ్యాపారస్తులకు వ్యాపార ఋణాలు, బంగారు ఋణాలను విరివిగా అందిస్తున్నట్లు తెలియజేశారు. డబ్బును పొదుపుగా వాడుకుంటే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామన్నారు. అదేవిధంగా బ్యాంకులో ఋణాలు తీసుకున్నవారు సకాలంలో అప్పులు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. పిఎంజెజెవై(ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి యోజన బీమా), పిఎంఎస్‌బివై(ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన) పథకాలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. వీటిద్వారా ఇనూ స్రరెన్స్‌ను పొందవచ్చన్నారు. కావున ప్రతిఒక్కరు ఈ బీమాయోజన పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఆనందు, సిఎఫ్ఎల్ లక్ష్మణ్ణ, రవి అధిక సంఖ్యలోగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సచివాలయ అకస్మిక తనిఖీ



**వెలుగోడు, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణంలోని సచివాలయం-2ను ఎంపీడిఓ బుధవారం అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు శాతాన్ని ఎంఎస్ఎంఈ, ఎన్‌పిసిఐ సర్వేల గురించి మిస్సింగ్ ఎంప్లాయిస్, మిస్సింగ్ సిటిజన్ డేటా సర్వే పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన సచివాలయంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అలాగే 0 నుంచి 6 సంవత్సరాల అధార్ ఎన్‌రోల్‌మెంట్ నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపును వెలుగోడు అంగన్‌వాడీ-1 సెంటర్‌లో తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడికి వస్తున్న 0 నుంచి 6 సంవత్సరాల లోపు చిన్నారులు ప్రతిఒక్క చిన్నారి అధార్‌నమోదుచేసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు, ఆశాకార్యకర్తలకు సూచించారు.

## నూతన కాలనీలకు అన్నివసతులు కల్పిస్తాం



**చాగలమర్రి, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** సొంతంగా గృహాలు నిర్మించుకుంటున్న కాలనీల్లో అన్నివసతులు కల్పిస్తామని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ బాష పేర్కొన్నారు. బుధవారం చాగలమర్రి పట్టణానికి సమీపంలో చాగలమ్మగుడికి ఎదురుగా నూతనంగా నిర్మించుకుంటున్న కాలనీల్లో వసతులను పరిశీలించారు. కాలనీలో కొందరు గృహాలు నిర్మించుకొని విద్యుత్, నీటి, రోడ్డు వసతులు ఆయన దృష్టికి తేవడంతో వారి విన్నపం మేరకు కాలనీలోకి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత స్థలాలు కొనుక్కొని సొంత ంగా గృహాలు నిర్మించుకుంటున్నకాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పట్టణ సౌకర్యాలపై ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో 4వ ఎంపిటిసి ఇంచార్జి జట్టి నాగరాజు, హానిఫ్, ఎంఎస్‌సి చైర్మన్ జల్సా గౌస్, నూర్‌బాష, జిలెబి షరీఫ్, గఫార్, బారిక్ షామల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో విద్యుత్ మోటర్ల కేబుల్ వైర్ల చోరీ

**కొలిమిగుండ్ల, డిసెంబర్18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని చుట్టుపక్కల పరిసరాల పొలాల్లో బుధవారం విద్యుత్ మోటర్లకు సంబంధించి కేబుల్ వైర్లను గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ మేరకు పది మంది రైతుల పొలాల్లో మోటర్లకు సంబంధించిన కేబుల్ వైర్లు కట్‌చేసి దొంగిలించినట్లు బాధిత రైతులు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 20వేలు ఉంటుందని తెలిపారు. రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోండి

**గడివేముల, డిశంబర్18, ప్రభాతవార్త;** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఓండుట్ల, ఎల్.కె.తండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, గ్రామపెద్దలు, రైతులు, సచివాలయ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## సచివాలయాల తనిఖీ

- సచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**గడివేముల, డిశంబర్18, ప్రభాతవార ;** గడివేములలోని సచివాలయం-1, 2లను ఎంపీడీఓ, డీఎల్‌పీవో, ఈఓపీఆర్‌డీ బుధవారం తనిఖీ చేశారు. సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. లోగే ఎంఎస్ఎంఈ సర్వేను, ఎన్‌పీసీఐ సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**హాలహర్వి, డిశంబర్18, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ నజ్మాభాను అన్నారు. బుధవారం మండలంలోని కొక్కరచేడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామాల్లో భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా రైతులు భూములను ఆన్‌లైన్ చేసుకుని పట్టాదారు పాసు పుస్తకాలు చేసుకోవాలని కోరారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఘర్షణలు చేసుకోకుండా తమదృష్టికి తీసుకొస్తే సామరస్యంగా పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంఠ డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, స్టేషన్ ఆఫీసర్ రామాంజనేయులు, సర్వేయర్ భార్గవి, ఆర్ఐ మహేష్, సద్దాంహుసేన్, ఆర్ఓలు లింగప్ప, రాఘవేంద్రస్వామి, ఈరప్ప, రమేష్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ గాదిలింగేశ్వరస్వామి పూల రథోత్సవం

**హాలహర్వి, డిశంబర్18, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గాదిలింగేశ్వరస్వామి గ్రామంలో గురువారం గాదిలింగేశ్వరస్వామి వారి పూల రథోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. పూల రథోత్సవం సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, కోలాట, నందికోలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవమూర్తులను ప్రతిష్టించి రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగి అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానానికి లాగుతారు.

# అద్దె భవనాల్లోనే.. కొనసాగింపులు ఇంకేన్నాళ్లు ..!

- చిన్నారులకు తప్పని తిప్పలు
- ఇరుకు గదుల్లో అరకొర సౌకర్యాలు
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు



**ఆలూరు రూరల్, డిసెంబర్18, ప్రభాతవార్త:** ఆలూరు మండలంలో అద్దె భవనాల్లో అంగన్‌వాడీ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ఆలూరు మండలంలో 51 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా అందులో ఐదు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో విద్యాభ్యాసం చేసే చిన్నారులకు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. ఈ కేంద్రాల ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు 3 నెలల నుంచి 6 నెలల వరకు మరియు 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం విలువైన పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు అందిస్తుంది. అయితే ఇంతటి కీలకంగా మారిన అంగన్‌వాడీ కేంద్రాలు ఏళ్ల తరబడి పక్కా భవనాలులేక అరకొర సౌకర్యాలు కలిగిన ఇరుకు గదులు కలిగిన అద్దె భవనాల్లో నిత్యం సమస్యల సుడిగుండాల నడుమ అంగన్‌వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలులేని తరగతి గదుల్లో అలాగే తక్కువగా విద్యార్థులుండి దగ్గర్లో ఉండే అంగన్‌వాడీ కేంద్రాల్లో కలపడంతో మిగతా అంగన్‌వాడీ సెంటర్లను కూడా అద్దె భవనాలు లేకుండా సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. అయితే ఆలూరు సెంటర్-5లో ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 705 ప్రభుత్వ స్థలం కేటాయించడంతో వాటికి నిధులు లేకపోవడంతో బిల్డింగ్ నిర్మాణం జరగలేదు. అయితే గత ప్రభుత్వంలో సిద్దేశ్వర కాలనీ 11వ సెంటర్‌కు ప్రభుత్వ నిధులు రూ.16లక్షలు కేటాయించి నిధులులేక మధ్యలోనే ఆగిపోవడంతో వారు కూడా అద్దె భవనాల్లోనే విద్యాభ్యాసం చేయవలసి వస్తుంది. దశాబ్ధాలు గడిచిపోతున్న ఆలూరులో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే కేంద్రాలు నిర్వహిస్తున్నప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యారని స్తానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన భవనాలను పూర్తి చేయాలని మరియు నూతన భవనాలు నిర్మాణాలు చేపట్టేలా చూడాలని, సరైన మౌలిక సదుపాయాలులేని అద్దె భవనాల్లో కొనసాగుతున్న మిగతా భవనాలకు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యలో రాయితీ అందించిన కలెక్టర్ ,డీఈఓ లకు కృతజ్ఞతలు

**: కలెక్టర్ ,డీఈఓ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ బృందం**




**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రవేట్,కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో 50 శాతం రాయితీని అందించడం పై ఏపీడబ్ల్యూజేఎఫ్ హర్షం వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా బుధవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్ర,జిల్లా నాయకులు బసప్ప, నగర సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, వెంకటేష్ ,బ్రహ్మయ్య,వార్త స్టాఫ్ రిపోర్టర్ రవి ప్రకాష్, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర నాయకులు ఎర్రమల,నర్సి రెడ్డి,సుందర్ రాజు, సీనియర్ జర్నలిస్ట్ లు జమ్మన్న,మోహన్, వార్త డెస్క్ ఇంచార్జ్ మధు, డెస్క్ జర్నలిస్ట్ లు రవి,రాజు లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారిని కలిసి పూలమొక్కను అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు చాలి చాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారాని ప్రస్తుతం ఆకాశాన్ని అంటిన స్కూల్ ఫీజులలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం రాయితీ అందించడం చాలా గొప్ప సహకరమన్నారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి మేరకు వెంటనే స్పందించి కలెక్టర్ రంజిత్ బాషా గారు జర్నలిస్టుల సమస్య పరిస్కారం చేయడం చాలా శుభపరిణానం అన్నారు. అలాగే డీఈఓ శ్యాముల్ గారు జర్నలిస్టుల చిరకాల కోరిక ఫీజులో రాయితీ విషయంలో తమవంతు కృషిని అందించి కలెక్టర్ ఆదేశాలను వెంటనే ఆచరణలో ఫీజులో రాయితీ ఆదేశాలను అందించడం గొప్ప విషయం అన్నారు.అందులో భాగంగా డిఇఓ శ్యాముల్ గారిని ఏపీడబ్ల్యూజేఎఫ్ బృందం పూలమొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యలో రాయితీ సాదించినందుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులకు పలువురు జర్నలిస్ట్ లు అభినందనలు తెలిపారు. జర్నలిస్ట్ లు కలిసికట్టుగా ఉండటం వల్ల ఇలాంటి విజయాలు సాదించుకోగలరని ఇలాంటి మరిన్ని విజయాలు సాధించేలా ఏపీడబ్ల్యూజేఎఫ్ తమ పోరాటాన్ని జర్నలిస్ట్ ల పక్షాన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల స్థానిక పద్మావతీనగర్‌లో ఉన్న అలెన్సోలి నుండి పద్మావతీనగర్ అర్చీ వరకు ఇరువైపుల సిసి రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మున్సిపాలిటి సాధారణ నిధుల ద్వారా రోడ్డును వేయడం ద్వారా నంద్యాలో గుంతలు లేని రోడ్డులు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. అలాగే నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామని ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో నంద్యాల అభివృద్ధిలో వెనకబడి పోయిందని నంద్యాలను అభివృద్ధిచేసి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని.. అభినందించిన డీజీపీ

**: జాతీయ లోక్ అదాలత్ లో జిల్లాకు మొదటి స్థానం**
**: డిజిపి నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్పీ బిందు మాధవ్**



**కర్నూలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రత్యేకంగా అభినందించారు జిల్లాలో ఎస్పి చూపించిన ప్రతిభను డిజిపి మెచ్చుకోవడం విశేషం ప్రధానంగా జాతీయ లోక్ పదాలతో జిల్లా పోలీస్ శాఖ ను పరుగులు తీయించి అత్యధిక సంఖ్యలో కేసులను రాజీ చేయించడం విశేషం దీంతో రాష్ట్రంలోనే లోకదాలత్ కేసులు రాజేష్ చేయడంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది మేరకు డిజిపి ఎస్పీ బిందు మాధవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. డిసెంబరు 14న జిల్లాలో ముగిసిన జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే అత్యధిక కేసులను పరిష్కరించిన జిల్లాగా కర్నూలు జిల్లా పోలీసుశాఖ మొదటి స్థానంలో నిలిచిందని కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపియస్ బుధవారం తెలిపారు. లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించుటలో క్రియాశీలకంగా పని చేసిన ఎస్పీ జి. బిందుమాధవ్ , డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, కర్నూలు త్రీ టౌన్ కానిస్టేబుల్ జాన్సన్, కర్నూలు తాలుకా కానిస్టేబుల్ తిక్కస్వాములను రాష్ట్ర డిజిపి శ్రీ హెచ్. ద్వారకా తిరుమలరావు ఈ రోజు డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషనలలో లోక్ అదాలత్ లో పరిష్కారానికి అర్హత కలిగిన కేసులను ముందుగా గుర్తించి, ఆయా కేసుల్లో ఫిర్యాదిదారులు మరియు కక్షిదారుల మధ్య సమన్వయం సాధించేందుకు క్షేత్ర స్థాయిలో చక్కని ప్రణాళితో పని చేసామన్నారు. న్యాయస్థానాల విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు, స్వల్ప వివాదాలు, క్షణికావేశం పై నమోదైన కేసుల్లో ఇరు వర్గాలను డిసెంబరు 14న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు ప్రవేశ పెట్టడంతో, న్యాయస్థానం ముందు హాజరై, ఇరువర్గాలు రాజీ పడినట్లుగా వెల్లడించడంతో 7,913 కేసులను పరిష్కరించామన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మెగా లోక్ అదాలత్లో 17,138 కేసులు డిస్పోజ్ కాగా, వాటిలో కర్నూలు జిల్లా పోలీసులు 7,913 కేసులను డిస్పోజ్ చేసి, రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచారని బిందుమాధవ్ తెలిపారు. ప్రథమ స్థానంలో కర్నూలు జిల్లా, ద్వితీయ స్థానంలో విజయనగరం జిల్లా , తృతియ స్థానంలో కృష్ణా జిల్లాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో సిఐడి అడిషనల్ డిజి డా. రవిశంకర్ అయ్యాన్నార్, లా అండ్ ఆర్డర్ ఐజి సీహెచ్.శ్రీకాంత్, ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, రైల్వే మరియు స్పోర్ట్స్ ఐజిపి కే.వి.మోహనరావు పలువురు ఉన్నతాధికారులు, ఇతర జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఏపి మాజీ సిఎం వైఎస్ జగన్‌తో మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, డిసెంబర్18, ప్రభాతవార్త** కర్నూలు జిల్లా కేంద్రంలోని ఓ వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఏపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు.పత్తికొండ నియోజకవర్గం లోని పరిస్థితులను జగనన్నకు వినిపించారు.వైకాపా నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.అందుకు జగనన్న ఆమెతో మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైకాపా నాయకులు,కార్యకర్తలపై దాడులు ఎక్కువ అయ్యాయని వారికి మీరు భరోసా కల్పించాలన్నారు.వైకాపా వారికి అండగా ఉంటుందని, న్యాయపరమైన సహాయ సహాకారాలు తాము అందిస్తామన్నారు. వారికి ఏ కష్టమొచ్చిన ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బుట్టారేణుక,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,మాజీ ఎమ్మెల్యేలు కంగాటిశ్రీదేవి,కాటసాని రాంభూపాల రెడ్డి, చెన్నకేశవరెడ్డి,ఎస్వీ మోహన్‌రెడ్డి దంపతులు,ఆలూరు ఎమ్మెల్యేనగర మేయర్ బివై రామయ్య,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**నందికొట్కూరుటౌన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** పట్టణ శివారులో ఉన్న నీలిషికారిపేటలో బుధవారం ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు అధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడంతో పాటు 20 లీటర్ల నాటుసారాను కూడా కింద పారబోశారు. అదేవిధంగా కాలనీలో నాటుసారా విక్రయిస్తున్న సికారి దుర్గను అరెస్టు చేసి అతని నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ జఫ్రుల్లా, హెడ్‌కానిస్టేబుళ్లు కుమారి, శంకర్ నాయక్, పద్మనాభం , కానిస్టేబుళ్లు శివన్న, సుధీర్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# 1000లీటర్ల బెల్లంఊట ధ్వంసం



**బనగానపల్లె, డిసెంబర్18, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల పరిధిలోని గడ్డమేకలపల్లె గ్రామ సమీప ప్రాంతంలో విస్తృత దాడులు చేసి 1000లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వర్ధనాదేవి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ మరియు నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడుల ఆదేశాల మేరకు గడ్డమేకలపల్లె గ్రామ సమీపంలో నాటుసారా స్థావర ం పై బనగానపల్లె ఎక్సైజ్ ఎస్ఐ కమలాకర్ వారి సిబ్బంది, కోవెలకుంట్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ నాయక్, వారి సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో సారా తయారికి సిద్దం చేసిన ఒక బట్టీల్లో ఉన్న 1000లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశామని అలాగే సారా తయారికి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో దాడులు చేసి నాటుసారా విక్రయిస్తున్న దూదేకుల దస్తగిరి నుండి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అతన్ని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆమె తెలిపారు. సారా తయారీదారులు తమ పద్దతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాటుసారా కలిగి ఉండిన, అమ్మినా, రవాణా చేసినా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాటుసారా, అక్రమ మద్యం గురించి నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ సెల్:8008828467 లేదా బనగానపల్లె ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సెల్:9440902589లకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. నాటుసారా నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఎక్సైజ్ అధికారులకు సహకరించి నాటుసారా రహిత గ్రామాలుగా తీర్దిదిద్దేందుకు ముందుకురావాలని ఆమె కోరారు.

# భూ సమస్యలను రెవిన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలి

**- స్పెషల్ ఆఫీసర్ బికె వెంకటేశ్వర్లు**



**కర్నూలు రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** భూ సమస్యలను రెవిన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని కోడుమూరు నియోజకవర్గ స్పెషల్ అఫీసర్ బికె వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. బుధవారం కర్నూలు రూరల్ మండలం దినే ్నదేవరపాడు గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను రెవిన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. పాస్ బుక్కు, మ్యూటేషన్, సర్వే లాంటి సమస్యలను యూజర్ చార్జీ ఫీజు లేకుండా అన్‌లైన్‌లో నమోదుచేసి పరిష్కారంచూపించేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 24 ఆర్జీలను అన్‌లైన్‌లో నమోదుచేసి ప్రింటెడ్ రసీదులను పొందినట్లు తెలిపారు. నెలలోపు సమస్యలను పరిష్కరించేవిధంగా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో కర్నూలు రూరల్ డిప్యూటి తహశీల్దార్ శివ, గ్రామ సర్పంచ్ ఎం.మాధవస్వామి, గ్రామపెద్దలు మోహన్‌రెడ్డి, మండల సర్వేయర్ సుధాకర్, పంచాయితీకార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 24న శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి మండలదీక్ష విరమణ

**- దీక్ష విరమణ సందర్భంగా ఆలయంలో వైభవంగా చండీయాగం**
**- మంత్రి బీసీని ఆహ్వానించిన ఆలయ ఈవో**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్18, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో ఈనెల 24వ తేది నుంచి 26వ తేది వరకు అమ్మవారి మండల దీక్ష విరమణ నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఈ మేరకు దీక్ష విరమణ సందర్భంగా ఆలయంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా చండీయాగం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని ఆలయం తరుపున మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమాలతో సత్కరించారు. ఇందులో భాగంగానే బుధవారం చండీయాగం ఆహ్వానపత్రికను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి అందజేసి చండీయాగంలో పాల్గొనాలని ఆలయ ఈవో కామేశ్వరమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు పి.వి.కుమార్‌రెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనికీ చేసిన డిఈఓ



**కోవెలకుంట్ల, డిశంబరు 18,ప్రభాతవార్త** పట్టణంలోని కొనసాగుతున్న ప్రభుత్వం ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాకాదికారి జనార్ధనరెడ్డి అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్భముగా పాఠశాల్లో ఉన్న రికార్డులు,. పాఠశాలల్లో కొనసాగుతున్నమధ్యాహ్నన బోజన ఏర్పాట్లు అలాగే గదులను తనికీ చేశారు. అనంతరము విద్యార్థులకు డిఈఓ పాఠాలు బోదించి ఉపాధ్యాయుని అవతారము ఎత్తారు.అనంతరము డిఈఓను పాఠశాల తరుపున శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో యంఈఓ వెంటకట్రామిరెడ్డి, ప్రదానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కర్నూలు టూ బళ్లారి హైవే ఏర్పాటుకు చర్చలు

**-ఎంపీ బస్తిపాటి**



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** కర్నూలు టూ బళ్లారి హైవే ఏర్పాటుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తున్నట్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం పార్లమెంటు సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి కర్నూలు టూ బళ్లారి హైవే ఏర్పాటుపై చర్చించి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి మాట్లాడుతూ కర్నూలు నుంచి బళ్లారికి హైవే ఏర్పాటు చేయడం ద్వారా ఏపీ మరియు కర్నాటకలను అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వాణిజ్యం, పర్యాటకం మరియు ప్రాంతీయ అభివృద్ధిని సులభతరం చేస్తుందని మంత్రి గడ్కరీకి వివరించినట్లు తెలిపారు. కర్నూలు టూ బళ్లారి హైవే ఏర్పాటుచేయడంతో పాటు బెంగుళూరు టూ హైదరాబాద్ హైవేలో సిక్స్‌లైన్ రోడ్డు వేయాలని అలాగే జిల్లా మీదుగా వెళ్తున్న సూరత్ టూ చెన్నై హైవేలో ఇన్ అండ్ ఔట్ సర్వీసు రోడ్డులను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థుల పై.. దృష్టిపెట్టాలి

**- తెలుగుపేటలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**
**- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**



**బనగానపల్లెరూరల్, డిసెంబర్18, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పై ప్రత్యేకంగా దృష్టిపెట్టడం ద్వారా విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుపేటలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతన అదనపు తరగతి గదులను మంత్రి జనార్ధన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అక్కడికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పూలవర్షం కురిపిస్తు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యబోధన అందించాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సూచన మేరకు అనేక సంస్కరణలను మా ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను, సమస్యలను నేడు పరిష్కరిస్తున్నమన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల పై కూడా ఉంటుందని మంత్రి గుర్తు చేశారు. కాబట్టి కనీసం రోజు ఒక గంటపాటు విద్యార్థుల పై తల్లిదండ్రులు దృష్టిపెట్టడం ద్వారా ఆయా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ప్రత్యేకంగా శ్రద్ద కనబరిచిన విద్యార్థులు ఖచ్చితంగా ప్రతిభావంతులవుతారని మంత్రి తెలిపారు. విద్యార్థుల మానసిక వికాసానికి చదువుతోపాటు ఆటలు, పాటలు వంటివి ఒక భాగమన్నారు. అనంతరం పాఠశాలలో కిచెన్ రూమ్, డైనింగ్‌హాల్‌తోపాటు తాగునీటి సమస్యను మంత్రి దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వరూపరాణి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాలపార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, టీచర్ నాగరాజు, పాఠశాల ఉపాధా యయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ పరీక్షలను పరిశీలించిన క్లస్టర్ యూనివర్శిటి వీసీ



**కర్నూలు విద్య, డిసెంబర్ 18, ప్రభాతవార్తః** క్లస్టర్ యూనివర్శిటి పరిధిలో జరుగుతున్న మొదటి సెమిస్టర్ పరీక్షలను వీసీ ఆచార్య డిఆర్ఆర్ సాయి గోపాల్, కులసచివులు డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పరిశీలించారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫర్ మెన్‌లో మొదటి సెమిస్టర్ పరీక్ష రాసే విద్యార్థుల పరీక్షా పేపర్‌ను పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా చూడాలని ఫిజికల్ చాలెంజ్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఇన్విజిలేటర్లుకు వీసీ ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ సూచించారు.